క్లుప్తంగా

యువత రక్తదానం చేయాలి



రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న సాయికుమార్

రణస్థలం: అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నవారికి అండగా నిలిచేందుకు యువత రక్తదానం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండల కేంద్రం జె.ఆర్.పురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ముద్దాడ రాజశేఖర్ శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. సేకరించిన 20 యూనిట్ల రక్తనిధిని శ్రీకాకుళం రెడ్ క్రాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఎంపీటీసీ సభ్యుడు పచ్చిగుళ్ల సాయిరాం, వైఎస్సార్‌సీపీ నాయకులు టీకే బ్రహ్మాజీ, కుప్ప రమణ, బవిరి ప్రదీప్, గోవిందాసు సాయి, మల్లేష్ యాదవ్, రాంబాబు, ఉల్లాకుల శ్రీనివాస యాదవ్ ఉన్నారు

విద్యార్థికి ఆర్థిక సాయం



లక్ష్మణరావుకు సాయం అందజేస్తున్న దాతలు

శ్రీకాకుళం: నగరంలోని నానుబాల వీధికి చెందిన ఉణుకురు లక్ష్మణరావు గుల్బర్గా యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటకలో ఎంబీఏ పీజీలో సీటు సాధించాడు. కుటుంబం ఆర్థిక స్థోమత లేకపోవడంతో నగరానికి చెందిన శ్రీకాకుళం సహృదయ సేవ సంఘం ప్రతినిధులు శనివారం రూ.15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెంకట్, సభ్యులు జగదీష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

వాయుసేన ఉద్యోగాలపై అవగాహన



మాట్లాడుతున్న అధికారులు

శ్రీకాకుళం రూరల్: అగ్నివీర్ వాయుసేన (ఎయిర్‌ఫోర్స్) ఉద్యోగాలపై యువత అవగాహన కలిగి ఉండాలని సెట్‌శ్రీ సీఈఓ బి.వి. ప్రసాదరావు అన్నారు. మునసబుపేటలోని గురజాడ విద్యాక్షేత్రంలో శనివారం అగ్నివీర్ ఉద్యోగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 నుంచి 21 ఏళ్లలోపు యువత ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనంతరం సికింద్రాబాద్‌కు చెందిన ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది ఎన్.సందీప్, దేవ్‌కాంత్ మిశ్రా, డిఫెన్స్ సివిలియన్ నర్సింగ్ యాదవ్‌లు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో నరసన్నపేట డిగ్రీ కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి సాయం



తల్లి హేమలతకు నగదు అందజేస్తున్న స్నేహితులు

శ్రీకాకుళం క్రైమ్ : శ్రీకాకుళం రెండో పట్టణ పోలీస్ కానిస్టేబుల్ ఎస్.మాధవరావు ఇటీవల కిడ్నీ వ్యాధితో మృతిచెందారు. ఆయన కుటుంబానికి 2003 బ్యాచ్ కానిస్టేబుల్స్ శనివారం రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో జగదాంబ, దుర్గారావు, ప్రసాద్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన ఎస్పీ



రామ్మోహన్‌నాయుడికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం క్రైమ్ : ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుని శనివారం కేంద్ర మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహిళా సంరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణపై తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి ఎస్పీతో మాట్లాడారు. గంజాయిపై ఉక్కుపాదం మోపాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ ఉన్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల తహసీల్దార్‌గా ఎ.సింహాచలం శనివారం బాధ్యతలు స్వీకరించారు. డీటీ చక్రవర్తితో కూడిన అధికారులు, వీఆర్వోలు ప్రత్యేకంగా ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖ సేవలు పారదర్శకంగా ప్రజలకు చేరాలన్నారు. ప్రతిఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.

ఫ్రెండ్‌షిప్ జోష్



మేమంతా ఒక్కటే అంటూ సందడి చేస్తున్న యువత



చేయి చేయి కలుపుదామంటూ..

ఫ్రెండ్స్ సర్కిల్లో ఫోన్‌లో మాట్లాడుకోవడం, వాట్సాప్‌లో చాటింగ్ చేసుకోవడం సర్వసాధారణం. విషయం ఉన్నా లేకపోయినా అదే పనిగా మెసేజులు, సరదా సరదాగా మీమ్స్ పంపించడం నేటి యువత దినచర్యలో ఓ భాగమైంది. అలాంటిది తమకోసం ప్రత్యేక దినోత్సవం వస్తుందంటే ఆగుతారా..? అందుకే ఈ ప్రత్యేక రోజున సెల్‌ఫోన్‌కు సెలవు ప్రకటించి ప్రత్యక్షంగా హాజరై సందడి చేసుకోవాలని చాలామంది నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం జరగనున్న స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని చాలామంది యువత శనివారమే సందడి చేశారు. ఫ్రెండ్‌షిప్ డే బ్యాండులు కట్టుకుని గ్రూపు ఫొటోలు దిగి క్రేజీ కిట్టీ పార్టీ చేసుకున్నారు. శ్రీకాకుళం నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ ఇందుకు వేదికైంది.

– శ్రీకాకుళం కల్చరల్

ఆరవెల్లి సేవలు చిరస్మరణీయం



ఆరవెల్లి లక్ష్మీనారాయణ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సభ్యులు, అభిమానులు

శ్రీకాకుళం కల్చరల్: జిల్లాకే తలమానికంగా నిలిచిన ఉపనిషన్మందిరానికి ఆరవెల్లి లక్ష్మీనారాయణ కార్యదర్శిగా ఉంటూ అందించిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. నగరంలోని ఉపనిషన్మందిరంలో ఆరవెల్లి లక్ష్మీనారాయణ సంస్మరణ సభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షుడు గుమ్మా నగేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా పనిచేస్తూనే సంస్కృతీ సంప్రదాయాలను, ఆర్షధర్మాన్ని కాపాడిన మనోన్నత వ్యక్తి లక్ష్మీనారాయణ అని పేర్కొన్నారు. ఆయన నేర్పిన విద్య ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దిందన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నిక్కు అప్పన్న, పప్పు పతంజలి శాస్త్రి, జంధ్యాల శరత్‌బాబు, ఎస్.నరసింహమూర్తి, మహోహర్, విశ్వేశ్వరరావు, పి.ప్రసాద్, జోగారావు, సంగమేశ్వరరావు, కె.తవుడు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక దోపిడీకి అడ్డుకట్టవేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న చాపర వెంకటరమణ

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): జిల్లాలో అర్ధరాత్రి సమయంలో అనేక ప్రాంతాలలో ఇసుక అక్రమ దోపిడీ జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ అన్నారు. శ్రీకాకుళం నగరంలో క్రాంతి భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బూర్జ, నరసన్నపేట, ఆమదాలవలస, కొత్తూరు మండలాల్లో ఇసుక అక్రమ రవాణా పెద్ద ఎత్తున జరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. తక్షణమే వీటికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మొజ్జాడ యుగంధర్, కొన్న శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జిల్లా సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపికలు నేడు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా జూనియర్స్ బాలబాలికలు, సబ్‌జూనియర్స్ బాలబాలికల సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపికలు ఆదివారం జరగనున్నాయని శ్రీకాకుళం జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కలిదిండి నరసింహరాజు, ప్రధాన కార్యదర్శి సిగిలిపెల్లి లక్ష్మీదేవి తెలిపారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ (ఆర్ట్స్)కళాశాల మైదానం వేదికగా నేడు ఉదయం 9 గంటల నుంచి ఈ ఎంపికల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. జూనియర్స్ విభాగంలో 2007 జనవరి ఒకటి తర్వాత, సబ్‌జూనియర్స్ విభాగంలో 2010 జనవరి ఒకటి తర్వాత జన్మించిన క్రీడాకారులు అర్హులని పేర్కొన్నారు.

సిక్కోలు వేదికగానే రాష్ట్రపోటీలు..

ఇక్కడ జరిగే ఎంపికల్లో రాణించిన క్రీడాకారులను రాష్ట్రపోటీలకు పంపించనున్నారు. ఏపీ రాష్ట్రస్థాయి జూనియర్స్ బాలబాలికల సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్–2024 పోటీలకు శ్రీకాకుళం ఆతిథ్యంలో జరగనున్నాయి. ఈ పోటీలను ఆగస్ట్ 17 నుంచి 19వ తేదీ వరకు శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ(ఆర్ట్స్) కళాశాల మైదానం వేదికగా నిర్వహించనున్నారు. సాఫ్ట్‌బాల్ సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి ఎంవీ రమణ వద్ద రిపోర్ట్ చేయాలని, మరిన్ని వివరాలకు 94410 11391 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలి

● ఏఐవైఎఫ్ డిమాండ్



ర్యాలీ చేస్తున్న ఏఐవైఎఫ్ సభ్యులు

రణస్థలం: అన్ని ప్రాంతాల్లో మాదక ద్రవ్యాలు విచ్చలవిడిగా చలామణి అవుతుంటే అధికార యంత్రాంగం సరైన దృష్టి సారించటం లేదని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్ అన్నారు. మండల కేంద్రంలోని వివిధ కళాశాల విద్యార్థులచే మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ, మానవహారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాల భారిన పడకుండా అధికార యంత్రాంగ, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. గంజాయి వ్యాపారం విచ్చల విడిగా జరుగుతోందన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించిన గుట్కా, ఖైని, పాన్ పరాగ్ వ్యాపారం మండలంలో నిత్యం జరుగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం అరికట్టడం లేదన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, అప్పన్న, సత్యం ఉన్నారు.

జీవో నంబర్ 117 రద్దు చేయాలి



జి.సిగడాం: సమస్యలపై ఎంఈవోలకు వినతి పత్రం అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

జి.సిగడాం: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒకటైన జీవో నంబర్ 117ను తక్షణమే రద్దు చేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బోనేల గౌరీశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సంఘ మండల అధ్యక్షులు బలివాడ మహేష్ అధ్యక్షతన శనివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. 2004 నుంచి పని చేస్తున్న ఉపాధ్యాయులకు సీపీఎస్ రద్దు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మనబడి నాడు–నేడు పనులను శరవేగంతో చేపట్టి బిల్లులను చెల్లించాలన్నారు. విద్యార్థులకు సకాలంలో స్టూడెంట్ కిట్లు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎంఈవోలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావులకు వినత పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ జక్కంపూడి రాజు, శివనాయుడు, మజ్జి చంద్రశేఖర్, డాక్టర్ కూర్మాన అరుణకుమారి, మమ్ముల శ్రీనివాసరావు, సతీష్ పట్నాయక్ ఉన్నారు.

5న కలెక్టరేట్ వద్ద నిరసన



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ ఈ నెల 5న కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టనున్నామని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కె.నాగమణి పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశ, వీఓఏలు (వెలుగు), ఫీల్డ్ అసిస్టెంట్లు, మధ్యాహ్న భోజన వంట కార్మికులు, స్కూల్ స్వీపర్లు తదితర కార్మికులపై పాలకపార్టీ నేతలు రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని, కక్షలతో అక్రమంగా తొలగిస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.ఆదినారాయణమూర్తి, కె.సూరయ్య, నగర్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పౌరాణిక ఏకపాత్రాభినయాలు



విజేతలతో నిర్వాహకులు, అతిథులు



కళాకారుడి ప్రదర్శన

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బాపూజీ కళామందిర్‌లో రంగస్థల కళాకారుల 298వ నెలవారి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా పురుషోత్తం సూర్యనారాయణ స్మారక పౌరాణిక ఏకపాత్రాభినయ పోటీలు శనివారం ఆద్యంతం ఉత్సాహంగా సాగాయి. మూడు జిల్లాల నుంచి 30 మంది కళాకారులు హరిశ్చంద్ర, చంద్రమతి, శ్రీకృష్ణ, అర్జున, నక్షత్రక, హరిధ్వజ, విశ్వామిత్ర, ఆంజనేయ పాత్రలను ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రదర్శించారు. బి.ఉమామహేశ్వరరావు ప్రదర్శించిన కుచేలుడు ఏకపాత్ర ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లెంక చిన్నంనాయుడు (హరిశ్చంద్ర) ప్రథమ, చింతాన గోవిందమ్మ (చంద్రమతి) ద్వితీయ, చింతు అప్పారావు (వారణాసి దృశ్యం) తృతీయ బహుమతులు అందుకున్నారు. వీరికి ఎమ్మెల్యే గొండు శంకర్ జ్ఞాపికలు, నగదు పారితోషికాలు అందించారు. కార్యక్రమంలో చిట్టి వెంకటరావు, పద్మశ్రీ యడ్ల గోపాలరావు, రాజబాబు, గణపతిరావు, సంగీత దర్శకులు పి.లీలామోహన్, పన్నాల నర్సింహమూర్తి, బి.రామచంద్రదేవ్, లోకనాథం రామలింగేశ్వరస్వామి, పొట్నూరు వెంకట్రావ్, కలగ గణేష్‌యాదవ్, అగతమూడి సింహాచలం, కంచరాన అప్పారావు, రమణారావు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

శ్రీకాకుళం అర్బన్: తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండటానికి కావాల్సిన అన్ని రకాల పోషక విలువలు తల్లిపాలలో ఉంటాయని ఐసీడీఎస్ సీడీపీఓ శోభారాణి తెలిపారు. నగరంలోని బలగ సెక్టార్ బొందిలీపురం–1 అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జిలు పాపారావు, మురళీ, కిరణ్, సూపర్‌వైజర్ పి.యశోద, మహిళా కార్యదర్శి రేణుక అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం.రేణుక, జే రవణమ్మ, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: రాగోలు జెమ్స్, నగరంలోని జెమ్స్ ఆస్పత్రుల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లి పాల ఆవశ్యకతను వివరిస్తూ తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంఓ జెమ్స్ హెచ్‌ఓడీ డాక్టర్ రేవతి, ప్రొఫెసర్ డాక్టర్ అరవింద్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సుధీర్, అదనపు ఎంఎస్ డాక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: తల్లి పాలు కల్తీ లేనివని, వీటిని అప్పుడే పుట్టిన బిడ్డకు ఇస్తే అమృతంలా పని చేస్తుందని ఐసీడీఎస్ శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని కృష్ణాపార్కు, బలగ సెక్టార్ సూపరవైజర్లు పి.సీతామహాలక్ష్మి, యశోద అన్నారు. గాజులవీధి, చిత్తరంజన్ వీధి, పండా వీధి, చేపల వీధి, చౌకబజార్, పెద్దరెల్లివీధి, వైష్ణవు వీధి, మహిళా మండలి వీధి, తురాయి చెట్టు వీధి అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డ్ ఇన్‌చార్జి ఇప్పిలి తిరుమలరావు, బసవ రాజేష్ రెడ్డి, రమణ మాదిగ, కల్యాణ వెంకటరావు, మామిడి విష్ణు ఎంఎస్‌కేలు రత్నకుమారి, నగ్నబేగం, ఏఎన్‌ఎం జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు నాగమణి, రోజా, సరస్వతి, లక్ష్మి, లత, సుజాత, సునీత, మాధురి, సుశీల పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: తోటపాలెంలో గ్రామంలో కూడా తల్లిపాలు ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సీడీపీవో పాపినాయుడు మాట్లాడుతూ.. తల్లిపాలతోనే శిశువు ఆరోగ్యం, రోగ నిరోధక శక్తి సాధ్యమన్నారు. చైనత్య సదస్సు, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.

రణస్థలం: తల్లిపాలతోనే బిడ్డల ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఐసీడీఎస్ పీవో ఝాన్సీ అన్నారు. చిల్లపేటరాజాంలో తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా అవగాహన ర్యాలీ చేపట్టారు. లావేరు, రణస్థలం మండలాల్లోని 124 అంగన్‌వాడీ కేంద్రాల్లో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

ఎచ్చెర్ల: పొన్నాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నకొంగరాం గ్రామంలో తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా అవగాహన, ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి ఎస్.శేషగిరి ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్టు హెల్త్ అసిస్టెంట్ ఇప్పిలి చిట్టిబాబు తెలిపారు. ఏఎన్‌ఎం ఆర్.రమణమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త ఉషారాణి ఉన్నారు.

జి.సిగడాం: టంకాల దుగ్గివలసలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారాన్ని అందజేశారు. ఎచ్చెర్ల ఐసీడీఎస్ సీడీపీవో డోల పాపినాయుడు, సర్పంచ్ టంకాల జగన్‌మోహిని, సూపర్‌వైజర్ తమ్మినేని లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అపూర్వ సాయం



చదువుకున్న స్కూలు వద్ద గురువులతో పూర్వ విద్యార్థులు



శ్రీకాకుళం కల్చరల్ : శ్రీకాకుళంలోని మున్సిపల్ హైస్కూల్‌లో 1975–76 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు ఇప్పటికీ ఉత్సాహంగా గడుపుతున్నారు. వీరు 2013లో మొదటిసారి ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి నుంచి పాత స్నేహితులంతా కలిసి సేవా కార్యక్రమాలు చేయడం మొదలు పెట్టారు. తిత్లీ సమయంలో గౌరిబంద అనే ఊరికి వెళ్లి దుప్పట్లు, నిత్యావసరాలు అందించారు. శ్రీకాకుళంలోని బెహరా మనోవికాస కేంద్రంలోని వారికి కూడా దుప్పట్లు, భోజనాలు అందిస్తుంటారు. తోటి స్నేహితుల కష్టాల్లోనూ పాలు పంచుకుంటూ ఉంటారు.

● ఇదే స్కూల్‌లో 1965–66 బ్యాచ్‌లో పదోతరగతి చదువుకున్న వారు కూడా సేవల బాటలోనే నడుస్తున్నారు. కోవిడ్ సమయంలో అనేక మంది పేదలకు బియ్యం అందజేశారు. ఏటా శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య నిర్వహించే నాటిక పోటీలకు ఆర్థికంగా సాయం అందిస్తున్నారు. వృద్ధాశ్రమాలకూ చేతనైనంత సాయం చేస్తుంటారు.

● ఆంధ్రప్రదేశ్ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్, సీనియర్ సిటిజన్ అసోసియేషన్‌లోని పెన్షన్ మిత్రులంతా కలసి సంఘ హిత కార్యక్రమాలతో పాటుగా తమ ఆరోగ్యాలకు సంబంధించిన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. సంఘ ప్రతినిధులు కె.సోమసుందరరావు, ఎం.ఎస్.ఆర్.ఎస్ ప్రకాశరావులు మాట్లాడుతూ జెమ్స్ ఆస్పత్రి సిబ్బంది సహకారంతో పెన్షనర్లకు అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించామని, వైద్యశిబిరాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. రెడ్‌క్రాస్ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించడంతో పాటు క్షయ రోగులకు కూడా సాయం చేస్తుంటారు.



తిత్లీ తుఫాను సమయంలో సాయం అందిస్తున్న శ్రీకాకుళం మున్సిపల్ హైస్కూల్ 1976 బ్యాచ్ పూర్వ విద్యార్థులు



19 మంది స్నేహితులు



బెహరామనోవికాస కేంద్రంలో పూర్వ విద్యార్థుల సాయం



సీనియర్ సిటిజెన్స్ రక్తదాన శిబిరం

సకాలంలో ఇళ్ల నిర్మాణాలు

ఎచ్చెర్ల క్యాంపస్: ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తికి కృషి చేయాలని గృహ నిర్మాణ శాఖ ఈఈ అప్పారావు అన్నారు. ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో వంద రోజుల లక్ష్యాలపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎచ్చెర్ల మండలంలో 3,451 ఇళ్లు ప్రభుత్వ లేఅవుట్‌లు, సొంత స్థలాల్లో మంజూరవ్వగా వీటిలో 2046 పూర్తయ్యాయని అన్నారు. 810 ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కృషి చేయాలని సూచించారు. వంద రోజుల్లో 324 ఇళ్లు పూర్తిచేయటం లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఎంపీడీవో ఆర్.రమాదేవి. హౌసింగ్ ఏఈ ఉరిటి రాజేంద్రప్రసాద్, పరిపాలన అధికారి పీవీఎస్ రామ్మోహన్ పాల్గొన్నారు.